ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం

# టీ-మీడియా

సామాజికం.. ప్రజల పక్షం...

సంపుటి : 30
సంచిక : 154
పేజీలు : 3

శుక్రవారం, ఫిబ్రవరి 27, 2026

GSTIN:36FDKPS1308P1ZX | Digital, tmedia.net.in

ఎడిటర్ : శనగపాటి మురళీకృష్ణ

# భద్రాద్రి కలెక్టర్‌గా అంకిత్

**• బాధ్యతలు స్వీకరణ**



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా నూతన జిల్లా కలెక్టర్‌గా అంకిత్, ఐఏఎస్ గురువారం సాయంత్రం 06:19 గంటలకు ఐడీఓసి కార్యాలయంలోని తన ఛాంబర్‌లో తొలి సంతకం చేసి అధికారికంగా పదవీ బాధ్యతలను స్వీకరించారు.

2లో...



## జర్నలిస్టుల అక్రిడిటేషన్ కార్డులపై

# విచారణ

**• 30 ఏప్రిల్ 2026 వరకు గడువు పొడిగింపు**

**టీ మీడియా,ఫిబ్రవరి26, హైదరాబాద్:**తెలంగాణ రాష్ట్రంలో జర్నలిస్టుల హక్కుల పరిరక్షణ, అక్రిడిటేషన్ కార్డుల నిబంధనల మార్పులపై తెలంగాణ ఉర్దూ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ దాఖలు చేసిన పిటిషన్‌ను హైకోర్టు విచారించింది. ఈ సందర్భంగా ప్రస్తుత అక్రిడిటేషన్ కార్డుల గడువును 2026 ఏప్రిల్ 30 వరకు కొనసాగించాలని ఆదేశించింది.ఈ పిటిషన్‌లో, జీఓ 252 మరియు సవరించిన జీఓ 103 వల్ల జర్నలిస్టుల వృత్తి కార్యకలాపాలు, సదుపాయాలపై ప్రతికూల ప్రభావం పడుతుందని ఫెడరేషన్ పేర్కొంది. పిటిషనర్ తరపున ప్రముఖ న్యాయవాది అడ్వొకేట్ బర్కత్ అలీ ఖాన్ వాదనలు వినిపించారు.విచారణ సందర్భంగా స్పెషల్ అడ్వకేట్ జనరల్ కోర్టుకు వివరణ ఇస్తూ, జర్నలిస్టుల వృత్తి కార్యకలాపాలకు ఆటంకం కలగకుండా ఉండేందుకు తాత్కాలికంగా రెండు నెలల పాటు అక్రిడిటేషన్ కార్డుల గడువు పొడిగిస్తున్నట్లు తెలిపారు.ప్రభుత్వ వాదనలను రికార్డులోకి తీసుకున్న హైకోర్టు, ప్రస్తుత అక్రిడిటేషన్ కార్డులు 2026 ఏప్రిల్ 30 వరకు చెల్లుబాటు అవుతాయని స్పష్టం చేసింది. అలాగే, జీఓ 252 మరియు సవరించిన జీఓ 103పై లేవనెత్తిన అభ్యంతరాలపై ప్రభుత్వం పూర్తి స్థాయి వివరణ సమర్పించాలని ఆదేశించింది. తదుపరి విచారణను నాలుగు వారాల తర్వాతకు వాయిదా వేసింది.ఈ మధ్యంతర ఉత్తర్వులతో రాష్ట్రవ్యాప్తంగా ఉన్న అక్రిడిటెడ్ జర్నలిస్టులు ప్రభుత్వ కార్యక్రమాలు, సౌకర్యాలను ఎలాంటి అంతరాయం లేకుండా కొనసాగించవచ్చని పేర్కొంది.తెలంగాణ ఉర్దూ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ జనరల్ ౨

మిగతా 2లో

డిజిటల్ మీడియాలో అగ్రగామిగా ఉన్న స్పాట్ న్యూస్ స్పీడ్‌గా అందించే టీ-మీడియాలో పనిచేయడానికి, జిల్లా, నియోజక వర్గ, మండల ఇంచార్జీలు, విలేకరులు కావలెను.

విలేకరులు కావలెను.

అనుభవం ఉన్న వారికి ప్రాధాన్యత

కొత్తవారికి అవకాశం ఉంటుంది.

ఆసక్తి కలవారు తమ వివరాలను క్రింది నెంబర్లకు పంపండి

8500515365, 7382990365, 8919710365



# కోర్టుకు పోదాం..

**• మీకు ఖర్చు లేకుండా మేం కొట్లాడుతాం**

**• వెలుగుమట్ల బాధితులతో కేటీఆర్**

**టీ మీడియా, ఫిబ్రవరి 26, ఖమ్మం:** పేదలు ఎంతో కష్టపడి కట్టుకున్నఇళ్లను కాంగ్రెస్ ప్రభుత్వం బుల్డోజర్లతో కూల్చివేస్తున్న సంగతి తెలిసిందే. రేవంత్ సర్కార్ కనికరం లేకుండా ఖమ్మం అర్బన్ వెలుగుమట్ల భూదాన్ భూముల్లో పేదల ఇళ్లను నేలమట్టం చేస్తోంది. ఈ క్రమంలో వారికి అండగా నిలిచేందుకు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఖమ్మం జిల్లా వెలుగుమట్ల బాధితులను కలిశారు. ఇళ్లు కోల్పోయిన వెలుగు మట్ల బాధితులను కేటీఆర్, పార్టీ నేతలతో కలిసి పరామర్శించారు.ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ.. మిమ్మల్ని పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, తుమ్మల నాగేశ్వర్ రావు , డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క పిలుస్తరు. మీకు అది చేస్తం.. ఇది చేస్తం.. అది చేస్తమని.. మీ 900 కుటుంబాల్లో చిచ్చు పెట్టే ప్రయత్నం చేస్తాడు. మీ ఐక్యంగా ఉంటేనే విజయం సాధిస్తరు.. లేదంటే వీళ్లు ఏం చేస్తరు. ఏ 100 మందితో వేలి ముద్రలు తీసుకొని మీకు ఆన్నేన్నో ఇస్తరు.. కేసీఆర్ 2000 డబుల్ బెడ్ రూం ఇండ్లు కట్టించారు. వాటిలో కొన్ని మిగులున్నయట. ఆ ఇండ్లలో కొంతమందికిస్తమని చెప్పి వారిని లాక్కెళతారని కేటీఆర్ హెచ్చరించారు.ఓపీడీఆర్ వాళ్లు గతంలో ఎప్పుడో చేసిన పని. పాపం వాళ్లేం తప్పు చేయలేదు.. మీకు పట్టాలిప్పించారు. వాళ్లు తప్పు చేసిందేమి లేదు.. ఇప్పుడు వాళ్లను పట్టుకుని ప్రభుత్వం నానా మాటలు అంటోంది. ల్యాండ్ మాఫియానట.. ఎవడమ్మా ల్యాండ్ మాఫియా.. ఎవడైతే ఇవాళ మీ చుట్టూ వందల ఎకరాలు కొన్నాడో.. ఎవడైతే పేదవాడి ఇల్లు కట్టుకున్నడో వాడు మాఫియానా..? మీకు జరిగిన కష్టం.. మీ ఏడుపులు రాష్ట్రం మొత్తం చూసింది. మీ పిల్లలు, మీరు పడుతున్న అవస్థలు చూసే కేసీఆర్ సార్ మమ్మల్ని పంపించారు. దయచేసి ధైర్యంగా ఉండండి.. మీకు అన్ని రకాలుగా అండగా అజయ్ అన్న, మా ఎంపీ గాయత్రి రవిచంద్ర ఉంటారన్నారు.

**. ఆర్డీవో మంచోడు కాదని..**

నిన్ననే మేమిక్కడకు రావలే. కానీ పోలీసులను పెట్టి.. అధికారులను పెట్టి ఆటంకాలను కల్పించి.. ఇయ్యాళ్ల మేమిక్కడికి వస్తుంటే మిమ్మల్ని రానీయకుండా చేసిన్రు. మిమ్మల్ని బంధిస్తే గోడలు దూకి వచ్చినోళ్లు ఉన్నరు. మేం వస్తే మీరిక్కడికి రాకూడదు. అంత భయమేంది.. నేనొక్కటే మాట అడుగుతున్నా. ప్రభుత్వం తప్పు చేయకపోతే ముగ్గురు మంత్రులను రమ్మనండి ఇక్కడికి.. తప్పు జరుగకపోతే కలెక్టర్ రావాలె, మంత్రులు రావాలె.. మీది తప్పయితే వాళ్లొచ్చి చెప్పొచ్చు కదా.. ఎందుకు ధైర్యం లేదు. ఎందుకు రావట్లేదు.. వాళ్లు తప్పు చేశారు. నిన్న, మొన్న ఆర్డీవోతో ఇళ్లు కూలగొట్టిచ్చారు.. ఇప్పుడటా మంత్రులంతా మంచోళ్లు.. ఆర్డీవో మంచోడు కాదని బదిలీ చేశారు. అంటే ఒకడిని బలిపశువును చేశారు. ఏ తప్పూ జరుగకపోతే ఆర్డీవోను ఎందుకు వెంటనే బదిలీ చేశారు. సమాధానం చెప్పాలే ప్రభుత్వం. మంత్రులు తప్పు చేయకపోతే.. నిజంగా ధైర్యముంటే వాళ్లెందుకు రావడం లేదు.. ఇక్కడికి.. వాళ్లొచ్చి మాట్లాడాలి కదా.. అందుకే మీరు ధైర్యంగా ఉండండి. మీ వెంబడి కేసీఆర్ అన్న ఉన్నడు.. కేటీఆర్ అన్న ఉన్నడు. మేమంతా ఉన్నం. ఎట్టి పరిస్థితుల్లో మీకు న్యాయం జరిగేదాకా మేము అండగా ఉంటామని హామీనిచ్చారు.

**కోర్టుకు పోదాం..**

మీకు అన్ని కాగితాలున్నాయి.. కోర్టుకు పోదాం.. కోర్టుకు కూడా మీరు రూపాయి ఖర్చు పెట్టుకునే పని లేదు. పార్టీ తరపున మేం కొట్లాడుతాం.. మీకు మేం అండగా ఉంటాం. మళ్లీ వస్తాం మిమ్మల్ని కాపాడుకుంటాం. న్యాయపరంగా పట్టాలిప్పించే ప్రయత్నం చేస్తాం. దయచేసి ఐకమత్యాన్ని కోల్పోకండి.. సంఘటితంగా, ఒక్కటిగా ఉండండిని సూచించారు.

# కాళేశ్వరం కమిషన్ల కోసమే నిర్మాణం

**-మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి**

**అసెంబ్లీలో చర్చకు రావాలని ప్రతిపక్షానికి సవాల్**

**టీ మీడియా,ఫిబ్రవరి26,ఖమ్మం : :** కాళేశ్వరం అద్భుతం కాదు.. అపహాస్యంతెలంగాణ ప్రధాన ప్రతిపక్ష నాయకులు రాష్ట్ర అభివృద్ధిని చూసి ఓర్వలేక విషం చిమ్ముతున్నారని రాష్ట్ర మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి మండిపడ్డారు. వరుస ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి పెరుగుతున్న ప్రజాదరణను చూసి బీఆర్ఎస్ నేతలు జీర్ణించుకోలేకపోతున్నారని ఆయన విమర్శించారు. గురువారం ఆయన మీడియాతో మాట్లాడుతూ ప్రాజెక్టుల

మిగతా 3లో



## కలెక్టర్‌గా అంకిత్ బాధ్యతలు స్వీకరణ

**టీ మీడియా,ఫిబ్రవరి26, భద్రాద్రి కొత్తగూడెం:** జిల్లా నూతన జిల్లా కలెక్టర్‌గా అంకిత్, ఐఏఎస్ గురువారం సాయంత్రం 06:19 గంటలకు ఐడీఓసి కార్యాలయంలోని తన ఛాంబర్‌లో తొలి సంతకం చేసి అధికారికంగా పదవీ బాధ్యతలను స్వీకరించారు. ఈ సందర్భంగా తెలంగాణ సదర్న్ పవర్ డిస్ట్రిబ్యూషన్ కంపెనీ లిమిటెడ్ సిఎండి జితేష్ వి. పాటిల్, ఐఏఎస్ మరియు అదనపు కలెక్టర్ (రెవెన్యూ) డి. వేణుగోపాల్ నూతన కలెక్టర్‌ను కలిసి పుష్పగుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలిపారు. జిల్లాలోని అన్ని శాఖల జిల్లా అధికారులు, సిబ్బంది హాజరై నూతన కలెక్టర్‌కు అభినందనలు తెలియజేశారు.అనంతరం కలెక్టర్ ఛాంబర్‌లో జిల్లా అధికారుల పరిచయ కార్యక్రమం నిర్వహించబడింది. ఈ సందర్భంగా జితేష్ వి. పాటిల్ జిల్లా అధికారులను నూతన కలెక్టర్‌కు పరిచయం చేశారు. అనంతరం జిల్లా కలెక్టర్ అంకిత్, ఐఏఎస్ మాట్లాడుతూ భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో జిల్లా కలెక్టర్‌గా పని చేసే అవకాశం లభించడం తనకు గౌరవంగా మరియు సంతోషంగా ఉందన్నారు. ప్రభుత్వ ప్రాధాన్యతలు, లక్ష్యాల మేరకు అన్ని శాఖల అధికారులతో సమన్వయం చేసుకుంటూ పారదర్శకత, ప్రజాహితం ప్రధాన లక్ష్యాలుగా పెట్టుకుని సమర్థవంతమైన పరిపాలన అందించేందుకు కృషి చేస్తానని తెలిపారు. ప్రజల సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యత ఇస్తూ వేగవంతమైన సేవలందించేందుకు ప్రత్యేక దృష్టి సారిస్తానని అన్నారు .జిల్లా అభివృద్ధి, సంక్షేమ పథకాల సమర్థవంతమైన అమలు, ప్రజలతో సత్సంబంధాలు నెలకొల్పడం వంటి అంశాల్లో సమగ్రంగా ముందుకు సాగాలని అన్ని శాఖల అధికారులకు సూచించారు.నూతనంగా బాధ్యతలు స్వీకరించిన కలెక్టర్‌కు భద్రాచలం పండితులు వేదమంత్రాలతో ఆశీర్వచనాలు అందించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమం భక్తి వాతావరణంలో జరిగింది.జిల్లాకు తొలిసారిగా విచ్చేసిన జిల్లా కలెక్టర్ అంకిత్, ఐఏఎస్‌ను ఇల్లందు క్రాస్ రోడ్‌లో గల సింగరేణి గెస్ట్ హౌస్ వద్ద కొత్తగూడెం ఆర్డీవో మధు పుష్పగుచ్ఛం అందించి స్వాగతం పలికారు. అనంతరం కలెక్టర్ ఐడీఓసి కార్యాలయానికి చేరుకుని అధికారిక కార్యక్రమాల్లో పాల్గొన్నారు.

## వ్యక్తిని కత్తితో పొడిచి హత్య



**టీ మీడియా,ఫిబ్రవరి26, తిరుమలాయపాలెం :** తిరుమలాయపాలెం మండలంలోని పడమటి తండాకు చెందిన గుగులోత్ రామచంద్రు (50)కి, ఇంటి పక్కనే ఉన్న సాయి అనే వ్యక్తికి గురువారం సాయంత్రం ఘర్షణ జరిగింది. ఆ ఘర్షణ్లో కోపోద్రిక్తుడైన సాయి కత్తితో రామచంద్రు అనే వ్యక్తిని పొడిచాడు. అనంతరం రామచంద్రు భార్య కాంతి, పెద్ద కుమార్తె సునీత చూస్తుండగానే అతడిని తీసుకొచ్చి మంచంలో పడుకోబెట్టి, అక్కడి నుంచి పరారయ్యాడు. కత్తి గాయాలు తీవ్రంగా కావడంతో రామచంద్రు అక్కడికక్కడే మృతి చెందాడని తెలిపారు. స్థానికుల ద్వారా విషయం తెలుసుకున్న ఎస్సై కూచిపూడి జగదీశ్, తన సిబ్బందితో పడమటి తండాకు చేరుకొని ఘటనకు సంబంధించి విచారణ చేపట్టారు.



## వసిష్ట సాయి ఎంటర్ప్రైజెస్ ను ప్రారంభించిన డి ఆర్ డి ఓ ప్రాజెక్ట్ డైరెక్టర్ వీరబ్రహ్మాం



**టీ మీడియా,ఫిబ్రవరి26,ఖమ్మం రూరల్:** మండలం పల్లెగూడెం గ్రామంలో సంకా కల్పన సతీష్ వారిచే నూతనంగా ఏర్పాటుచేసిన వసిష్ట సాయి ఎంటర్ప్రైజెస్ బయో బ్యాగు ల తయారీ పరిశ్రమను గురువారం డి ఆర్ డి ఓ సైంటిస్ట్ ఎఫ్ ప్రాజెక్టు డైరెక్టర్ కె వీర బ్రహ్మాం ఇండియన్ బ్యాంకు మేనేజర్ కొల్లి శ్రీనాథ్ ప్రారంభించారు ఈ సందర్భంగా డి ఆర్ డి ఓ సైంటిస్ట్ ఎఫ్ ప్రాజెక్ట్ డైరెక్టర్ వీరబ్రహ్మాం మాట్లాడుతూ పల్లెగూడెంలో నూతనంగా ఏర్పాటు చేసిన వసిష్ట సాయి ఎంటర్ప్రైజెస్ లో బయో బ్యాక్ తయారీ కేంద్రం బయో బ్యాక్స్ అనేవి బయోడిగ్రేడబుల్( కరిగిపోయే) ప్లాస్టిక్ బ్యాగులు పర్యావరణ అనుకూల సంచులు ప్రస్తుత కాలంలో ప్లాస్టిక్ కాలుష్యానికి ఒక అద్భుతమైన ప్రత్యామ్ సాధన అని అన్నారు ప్లాస్టిక్ సంచులు భూమిలో కలవడానికి వందల సంవత్సరాలు పడుతుందని అన్నారు ఈ బయో బ్యాగ్ లను తయారు చేయడానికి ప్రధానంగా మొక్కజొన్న పిండి చెరుకు పిప్పి బంగాళదుంప స్టార్చ్ వృక్ష సంబంధ నూనెలు వాడతారని తెలిపారు బ్యాక్టీరియా లేదా ఇతని జీవితం ద్వారా ఇది ప్రకృతిలో సహజంగా విచ్ఛిన్నమవుతాయి ఇవి నిర్ణీత కాలంలో( సాధారణంగా 90 నుండి 180 రోజులు) పూర్తిగా కలిసిపోయి మొక్కలకు ఎరువుగా మారుతాయి విచ్ఛినమైనప్పుడు ఎటువంటి విషపూరిత రసాయనాలను విడుదల చేయవన్నారు ఈ పరిశ్రమను స్థాపించడానికి కేంద్ర ప్రభుత్వం పీఎంఈజీపి వంటి పథకాల ద్వారా రుణాలు ,సబ్సిడీలను అందిస్తుందన్నారు వసిష్ట సాయి ఎంటర్ప్రైజెస్ ప్రొప్రైటర్ కల్పన సతీష్ మాట్లాడుతూ మాచే నూతనంగా ఏర్పాటు చేసిన ఈ ఎంటర్ప్రైజెస్ జిల్లాలోనే ప్రథమం అని అన్నారు బయో బాక్స్ అనేవి పర్యావరణకి హాని చేయకుండా ఉంటాయని తెలిపారు ప్రస్తుత కాలంలో ప్లాస్టిక్ రహిత కాలుష్యానికి ఒక అద్భుతమైన ప్రత్యామ్నమని అన్నారు

# రక్తదానం చేసిన వారు "రియల్ హీరోలు"

### అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి

**టీ మీడియా, ఫిబ్రవరి 26, ఖమ్మం:** రక్తదానం చేసిన ప్రతి ఒక్కరూ సమాజానికి నిజమైన "రియల్ హీరోలు" అవుతారని అదనపు కలెక్టర్--- పి. శ్రీనివాస రెడ్డి అన్నారు. స్థానిక టిఎన్జిఓ ఫంక్షన్ హాల్‌లో గురువారం అంతర్జాతీయ సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొని, రక్తదాన శిబిరాన్ని అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి మాట్లాడుతూలి ప్రజల ప్రాణాలను రక్షించే మహత్తర సేవలో భాగస్వాములు కావడం ప్రతి ఒక్కరి సామాజిక బాధ్యత అని తెలిపారు. రక్త దానం చేసిన ప్రతి ఒక్కరూ సమాజానికి నిజమైన "రియల్ హీరోలు" అని కొనియాడారు.వేసవి కాలంలో సాధారణంగా రక్తదానం చేసే వారి సంఖ్య తగ్గుతుందని, అలాంటి సమయంలో కూడా సేవా సంస్థ ముందుకు వచ్చి శిబిరం నిర్వహించడం అభినందనీయం అన్నారు. భవిష్యత్తులో కూడా ఇలాంటి సేవా కార్యక్రమాలు కొనసాగించాలని ఆకాంక్షించారు.దేశంలో జనాభా ఎక్కువగా ఉన్నప్పటికీ రక్తదానం చేయడానికి ముందుకు వచ్చే వారు తక్కువ మంది మాత్రమేనని తెలిపారు. సంవత్సరానికి కనీసం ఒక్కసారైనా రక్తదానం చేయడం వల్ల గుండె సంబంధిత సమస్యలు తగ్గే అవకాశం ఉందని, ఆరోగ్యపరంగా కూడా రక్తదానం లాభదాయకమని వివరించారు. ఒక యూనిట్ రక్తాన్ని ప్లాస్మా, ప్లేట్లెట్స్, రక్తంగా విభజించి ముగ్గురు వ్యక్తుల ప్రాణాలను కాపాడే అవకాశం ఉందని తెలిపారు. ప్రతి ఒక్కరూ స్వచ్ఛందంగా రక్తదానం చేయాలని




పిలుపునిచ్చారు.ఈ శిబిరంలో 200 మంది పాల్గొనగా 122 మంది రక్తదానం చేశారు. పెద్ద సంఖ్యలో స్వచ్ఛంద సేవకులు పాల్గొని మానవతా సేవకు తమ వంతు సహకారం అందించారు.ఈ కార్యక్రమంలో అదనపు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ చందు నాయక్, హెచ్ఓడి సందీప్, సంబంధిత అధికారులు, సేవా సంస్థ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.



## భారీగా గంజాయి స్వాధీనం

### నలుగురు నిందితుల అరెస్ట్

**టీ మీడియా,ఫిబ్రవరి26, చుంచుపల్లి :** భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో గంజాయి అక్రమ రవాణాపై పోలీసులు భారీ ఆపరేషన్ నిర్వహించి నలుగురు నిందితులను అరెస్ట్ చేశారు. సుమారు రూ.2.4 కోట్ల విలువైన 80 కేజీల గంజాయిని స్వాధీనం చేసుకుని రవాణాకు ఉపయోగించిన వాహనాన్ని పోలీసులు సీజ్ చేశారు. నిందితులను నాగరాజు, మురళీధర్, తిరుపతి, ఎండ్ల రాము గా గుర్తించారు. ఈ సందర్భంగా ఎస్పీ రోహిత్ రాజ్ మాట్లాడుతూ.. జిల్లాలో మత్తు పదార్థాల రవాణాపై కఠిన చర్యలు కొనసాగుతాయన్నారు. యువత భవిష్యత్‌ను దృష్టిలో ఉంచుకుని ప్రత్యేక పోలీస్ సిబ్బంది పనిచేస్తున్నట్లు చెప్పారు. ప్రజలు అనుమానాస్పద కార్యకలాపాలపై వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని కోరారు. ఈ సమావేశంలో డీఎస్పీ ఆదినారాయణ, స్పెషల్ బ్రాంచ్ ఇన్‌స్పెక్టర్ వెంకటేశ్వర్లు, చెన్నూరి శ్రీనివాసరావు, ఎస్ఐ రవి, రమాకాంత్ పాల్గొన్నారు.




## కంచె చేను మేసిందా?

### సింగరేణి మండలంలో సంఘాల పనితీరుపై అనుమానాలు

**టీ మీడియా,ఫిబ్రవరి26, సింగరేణి (కారేపల్లి):** ఖమ్మం జిల్లా సింగరేణి మండలంలో స్వయం సహాయక సంఘాల పనితీరు కంచె చేను మేసింది అనే నానుడికి అద్దం పడుతోందా? అన్న ప్రశ్నలు మండలంలో వినిపిస్తున్నాయి. శ్రీనిధి నిధుల మంజూరు, వినియోగంపై వెలువడుతున్న ఆరోపణలు స్థానికంగా చర్చనీయాంశంగా మారాయి. మండలంలో సుమారు 73 గ్రామ సమైక్య సంఘాలు ఉన్నట్లు సమాచారం. అందులో దాదాపు 30 సమైక్య సంఘాలకు మంజూరైన శ్రీనిధి నిధుల విషయంలో అక్రమాలు జరిగి ఉండవచ్చన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. కోట్ల రూపాయల మేర నిధుల వినియోగంపై స్పష్టత లేదని కొన్ని వర్గాలు పేర్కొంటున్నాయి. అయితే ఈ ఆరోపణలపై అధికారిక ధృవీకరణ రావాల్సి ఉంది. శ్రీనిధి నిధుల దారి మళ్లింపుపై అనుమానాలు వ్యక్తమవుతుండగా, ఒక్కో సంఘానికి సంబంధించిన వివరాలు బయటకు వస్తున్నాయని స్థానికులు చెబుతున్నారు.

**తీగ లాగితే డొంక కదులుతున్నట్టుగా**

రోజుకో అంశం వెలుగులోకి వస్తోందని అభిప్రాయపడుతున్నారు.

ఇక ఆరోపణలు బయటకు రాకుండా కొంతమంది సంబంధిత సిబ్బంది మంతనాలు జరుపుతున్నారన్న మాటలు కూడా వినిపిస్తున్నాయి. అయితే దీనిపై స్పష్టమైన ఆధారాలు బయటకు రావాల్సి ఉంది. ఈ నేపథ్యంలో ఉన్నతాధికారులు సమగ్ర విచారణ చేపట్టి వాస్తవాలు వెలికితీయాలని, నిధుల వినియోగంపై పూర్తి స్థాయి ఆడిట్ నిర్వహించాలని సంఘ సభ్యులు కోరుతున్నారు. ఆరోపణలపై సంబంధిత అధికారుల స్పందన కోసం ప్రయత్నాలు జరుగుతున్నాయి.





## రైల్వే శాఖ తీరు ఆక్షేపనీయం

### పాత హద్దులకే పరిమితం కావాలి - సీపీఐ(ఎం)

**టీ మీడియా,ఫిబ్రవరి26, సింగరేణి (కారేపల్లి) :** డోర్నకల్ –భద్రాచలం రోడ్ రైలు మార్గంలో భూ సేకరణ విషయంలో రైల్వే శాఖ తీరు ఆక్షేపనీయంగా ఉందని సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు కొండెబోయిన నాగేశ్వరరావు అన్నారు. డబ్లింగ్ లైన్ కోసం రైల్వే శాఖ పాత హద్దులకే పరిమితం కావాలని కోరుతూ సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో నిర్వాసిత రైతులు గురువారం సింగరేణి తహసీల్దార్‌కు వినితిపత్రం అందజేశారు. ఈసందర్భంగా సీపీఐ(ఎం) నాయకులు నాగేశ్వరరావు మాట్లాడుతూ నిర్వాసిత రైతులకు సమాచారం ఇవ్వకుండా రైల్వే లైన్ కోసం గతం హద్దులు కాదని, కొత్తహద్దులు వేయటం తగదన్నారు. సింగరేణి రెవిన్యూ గ్రామ పరిధి నాన్ ఏజన్సీలో ఉండటం, రైల్వే లైన్ క్రింద భూములు కోల్పోతున్న రైతులు పేదవారు కావటంతో వారు అందోళన చెందుతున్నారన్నారు. నిర్వాసిత రైతులకు ఉన్నకొద్దిపాటి భూమి పోతే వేరే ప్రాంతంలో బహిరంగ మార్కెట్ రేట్ల ప్రకారం తిరిగి భూమి కొనుగోలు చేయటం కష్టమన్నారు. నిర్వాసిత రైతులకు పరిహారం విషయం తేల్చకుండా అదనంగా భూమిలో హద్దులు పెట్టటం మానుకోవాలని కోరారు. కలెక్టర్ జోక్యం చేసుకోని నిర్వాసిత రైతులకు న్యాయం చేయాలని వినతిలో కోరారు. ఈకార్యక్రమంలో సీపీఐ(ఎం) సింగరేణి మండల కార్యదర్శి కే.నరేంద్ర, నిర్వాసిత రైతులు పాల్గొన్నారు.



## మృతుని కుటుంబానికి ఆర్థిక సాయం

**టీ మీడియా ,ఫిబ్రవరి 25, తిరుమలాయపాలెం:** మండల పరిధిలోని పడమటి తండా కు చెందిన గుగులోత్ జైత్రం ఇటీవల అనారోగ్యంతో మృతి చెందడంతో శుక్రవారం ఆయన దశ దిశ దినకర్మలకు హాజరైన పడమటి తండా గ్రామపంచాయతీ సర్పంచ్ గుగులోతు కమల..రూప్ సింగ్ దంపతులు ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళు లర్పించి ఆయన కుటుంబ సభ్యులకు ?2000 ఆర్థిక సహాయం అందించారు ఈ కార్యక్రమంలో ధరావత్ రాందాస్ నాయక్ గూగుల్ రమేష్ (పాప ) హైదర్ సాయి పేట సర్పంచ్ బానోత్ సిమ్లా నాయక్ అజ్మీర లింగయ్య మద్దినేని శ్రీనివాస్ భూక్యా పాండు నాయక్ గుగులోత్ రాంబాబు మూడు అమ్మి లూనావత్ తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

## జర్నలిస్టుల అక్రిడిటేషన్ కార్డులపై

సక్రటరీ సయ్యద్ ఘౌస్ ముహియుద్దీన్ అక్రిడిటేషన్ కార్డుల గడువు పొడగింపును స్వాగతిస్తూ, ఇది తాత్కాలిక ఊరట మాత్రమేనని, జర్నలిస్టులకు న్యాయం సాధించే వరకు పోరాటం కొనసాగుతుందని తెలిపారు.



## శ్రీ వేంకటేశ్వరస్వామి కళ్యాణోత్సవ ఆహ్వానం

### అవిష్కరించిన అధికారులు, దాతలు

**టీ మీడియా,ఫిబ్రవరి26, సింగరేణి (కారేపల్లి):** దేవదాయశాఖ ఆధ్వర్యంలో కారేపల్లిలోని శ్రీ వేంకటేశ్వరస్వామి (సంత)ఆలయంలో మార్చి2న నిర్వహించనున్న భూదేవి, శ్రీదేవి సహిత శ్రీవేంకటేశ్వరస్వామి కళ్యాణోత్సవ ఆహ్వాన బ్రోచర్‌ను గురువారం అధికారులు అవిష్కరించారు. సర్పంచ్ మేదరి వీరప్రతాఫ్(టోనీ) దేవదాయశాఖ ఇన్‌స్పెక్టర్ ఆర్ సమత, ఈవో వేణుగోపాలాచార్యులు చేతుల మీదిగా ఆహ్వాన బ్రోచర్‌ను విడుదల చేశారు. ఈసంధర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి ఏడాది హోలీ సందర్బంగా స్వామివారి కళ్యాణోత్సవాన్ని దాతల సహాయ సాకారాలతో దేవదాయశాఖ నిర్వహిస్తుందన్నారు. ఈ ఏడాది నిర్వహించే కార్యక్రమానికి దాతలు సహకరించాలని కోరారు. ఈకార్యక్రమంలో జీపీ కార్యదర్శి నెహ్రు, ప్రముఖులు పగడాల మంజుల, సురేందర్ మనియార్, యర్రా నర్సింహరావు, మైప నర్సింహ, పెద్దమ్మ సత్యనాయణ, యర్ర సాయిప్రవీణ్, ఆలయ అధికారి మూడు మోహన్ చౌహన్ తదితరులు పాల్గొన్నారు.



## మరుగుదొడ్ల నిర్మాణానికి శంకుస్థాపన

**టీ మీడియా, ఫిబ్రవరి 25, తిరుమలాయపాలెం :** మండల కేంద్రంలో ప్రభుత్వ కార్యాలయాలకు వచ్చే ప్రజలకు ప్రయాణికులకు మరుగుదొడ్లు లేక మరుగుదొడ్లు లేక ఇబ్బంది పడుతున్న తరుణంలో వివిధ రాజకీయ పార్టీల నేతలు తెలంగాణ రాష్ట్ర రెవెన్యూ శాఖ గృహ నిర్మాణ పౌర సంబంధాల శాఖ మంత్రివర్యులకు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి కి విజ్ఞప్తి చేయడంతో గురువారం మండల పరిషత్ కార్యాలయంలో ఆవరణలో ఎన్ఆర్ఈజీఎస్ కింద మంజూరైన నిధులతో మరుగుదొడ్ల నిర్మాణానికి మండల అభివృద్ధి అధికారి షేక్ సిలార్ సాహెబ్ శంకుస్థాపన చేశారు ఈ కార్యక్రమంలో ఈజీఎస్ ఏపీవో నరసింహారావు గ్రామపంచాయతీ కార్యదర్శి సుజాత మద్దులపల్లి మార్కెట్ కమిటీ డైరెక్టర్ నంద్యాల శ్యాంసుందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## అంగరంగ వైభవంగా ప్రారంభమైన జాతర ఉత్సవాలు

**టీ మీడియా ఫిబ్రవరి 26 , కామేపల్లి :** మండలంలోని పండితాపురం గ్రామ శివారులో ఉన్న శ్రీ పార్వతీ సమేత రామలింగేశ్వర స్వామి ఆలయం జాతర కళ్యాణ మహోత్సవాలు గురువారం అంగరంగ వైభవంగా ప్రారంభమయ్యాయి. నాలుగు రోజులపాటు జరిగే ఈ ఉత్సవాల్లో భాగంగా మొదటి రోజు స్వామివారిని పెళ్లి కుమారుని చేసి మేళ తాళాలతో సాంప్రదాయ బద్ధంగా ఎడ్ల బండి పై ఊరేగింపుగా ఆలయానికి తీసుకువచ్చారు. ఆలయ పూజారి రామలింగేశ్వర శర్మ ఆధ్వర్యంలో విఘ్నేశ్వర పూజ తో పాటు విశేష పూజలు అభిషేకాలు చేసి భక్తులకు తీర్థ ప్రసాదాలను అందించారు . నేడు స్వామివారి కళ్యాణ మహోత్సవం నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లుగా ఉత్సవ కమిటీ సభ్యులు తెలిపారు. ఉత్సవాల నేపథ్యంలో పోలీసుల ప్రతిష్ట బందోబస్తు ఏర్పాట్లను సింగరేణి సీఐ సాగర్ ఎస్ఐ శ్రీకాంత్ పరిశీలించారు .ఈ కార్యక్రమంలో సర్పంచ్ ధరావత్ అనురాధ శంకర్ , ఉపసర్పంచ్ మేకల మల్లికార్జునరావు, మద్దినేని రమేష్ బాబు, కొమ్మినేని శ్రీనివాసరావు, తోటకూరి భద్రయ్య, మూడు కృష్ణ ప్రసాద్ నాయక్ , దండగల దేవేంద్ర, అంబడిపూడి శ్రీనివాస్, ఉప్పుగుండ్ల వీరభద్రరావు, దొడ్ల వేణు , బత్తుల ఉపేందర్, బానోత్ రాములు, జన్నారపు లింగయ్య , పసుమర్తి సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.



# నిర్వాసితులకు పునరావాసం కల్పించాలి

### -వామపక్షాలు డిమాండ్

**టీ మీడియా,ఫిబ్రవరి26,ఖమ్మం :** ఖమ్మం పట్టణంలో వెలుగు మట్ల ప్రాంతంలో ఇండ్ల కూల్చివేతలో నిర్వాసితులైన వారందరికీ వెంటనే పునరావాసం కల్పించాలని, ప్రత్యామ్నాయం నివాసం ఏర్పాటు చేసేంత వరకు పునరావాస కేంద్రాలు నిర్వహించాలని వామపక్షాల నాయకులు డిమాండ్ చేశారు. ప్రభుత్వం వెలుగు మట్లలోని ఇండ్లను కూల్చడం తొందరపాటు చర్య అని యుద్ధ రంగాన్ని తలపించే రీతిలో పెద్ద సంఖ్యలో పోలీసులు మోహరించి భయోత్పాతం సృష్టించాల్సిన అవసరం లేదని వారు తెలిపారు. గురువారం అంబేద్కర్ భవన్లో ఉన్న వెలుగుమట్ల నిర్వాసితులను పరామర్శించారు. వివరాలను అడిగి తెలుసుకున్నారు. వెలుగుమట్ల ప్రాంతంలో వామపక్షాల నాయకులు పర్యటించి వాస్తవ పరిస్థితులను తెలుసుకున్నారు. వామపక్షల నేతల ముందు బాధితులు తమ గోడు వెళ్లబోసుకున్నారు. ఈ సందర్భంగా వామపక్షాల నాయకులు - మాట్లాడుతూ ప్రతి కుటుంబానికి తక్షణ సాయంగా లక్ష రూపాయలు అందించాలని డిమాండ్ చేశారు. భూదాన్ భూమిలో ఆశ్రయం ఏర్పాటు చేసుకుని నివసిస్తున్న 600 కుటుంబాలకు సంబంధించిన రెండు వేల మంది జీవిస్తున్నారని వారందరికి ఎటువంటి హెచ్చరికలు లేకుండా బుల్ డోజర్లతో విరుచుకుపడి కూల్చివేశారని ఇది ఒక అమానుష ఘటన అని వామపక్షాల నేతలు తెలిపారు. యంత్రాలతో కూల్చివేతలు జరిగాయని పిల్లలు, వృద్ధులు, మహిళలు అనే విచక్షణ లేకుండా బయటకు గెంటివేశారని వారు తెలిపారు. అంతే కాకుండా అడ్డుకోవడానికి ప్రయత్నించిన వారిపై అక్రమ కేసులు నమోదు చేశారని వారు తెలిపారు. ప్రభుత్వం ఇప్పటికైనా బాధితులను ఆదుకునే ప్రయత్నం చేయాలని వామపక్షాల నాయకులు డిమాండ్ చేశారు. అనంతరం డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని కలెక్టర్కు అందజేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు పోతినేని సుదర్శన్, సిపిఐ, సిపిఎం, సిపిఐ (ఎంఎల్) మాస్లైన్ జిల్లా -కార్యదర్శులు దండి సురేష్, నున్నా



నాగేశ్వరరావు, గోకినేపల్లి వెంకటేశ్వరరావు, సిపిఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీ రాష్ట్ర నాయకులు ఆవునూరి -మధు, సిపిఐ నాయకులు శింగు నర్సింహారావు, తాటి వెంకటేశ్వరరావు, సీతామహాలక్ష్మి, పగడాల మల్లేష్, మేకల శ్రీనివాసరావు, సాంబశివారెడ్డి, తాటి నిర్మల, గాదె లక్ష్మి నారాయణ, శ్రావణ్, చింతల రమేష్, సిపిఎం నాయకులు మాచర్ల భారతి, వై. విక్రం, యర్రా శ్రీనివాస్, మాస్లైన్ నాయకులు సివై పుల్లయ్య, వై. ప్రకాష్, శిరోమణి, ఝాన్సీ, వివిధ పార్టీల నాయకులు బషీర్, మస్తాన్, శ్రీకాంత్, ఉదయ్ తదితరులు పాల్గొన్నారు.

# వైద్య రంగంలో కృత్రిమ మేధ పాత్ర పై యస్.బి.ఐ.టి. లో వర్క్‌షాప్

**టీ మీడియా, ఫిబ్రవరి 26, ఖమ్మం:** కృత్రిమ మేధ వైద్య రంగం పనితీరును పూర్తిగా మార్చివేసిందని కళాశాల ఛైర్మన్ గుండాల కృష్ణ తెలిపారు. గురువారం కళాశాల ఆవరణలో నిర్వహించిన వర్క్‌షాప్‌ను ఉద్దేశించి ప్రసంగిస్తూ వైద్య పరీక్షలలో, ఇమేజ్ అనాలసిస్, రోబోటిక్ సర్జరీ, రోగ నిర్ధారణ పరీక్షలు వంటి ఆధునిక, సాంకేతిక సహాయాన్ని కృత్రిమ మేధ అందిస్తుందని తెలిపారు. వర్క్‌షాప్‌నకు ముఖ్య అతిధిగా విచ్చేసిన ప్రొ॥ డా॥ ప్రమోధపాత్రో ను విద్యార్థుల సమక్షంలో ఘనంగా సత్కరించారు. కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజనీరింగ్ (ఆర్టిఫీషియల్ ఇంటిలిజెన్స్ అండ్ మేషీన్ లెర్నింగ్) విభాగం ఆధ్వర్యంలో నిర్వహించిన వర్క్‌షాప్ విద్యార్థులకు ఆర్టిఫీషియల్ ఇంటిలిజెన్స్ పై మక్కువతో పాటు వినియోగం పై అవగాహనా కలిగిస్తుందని కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ డా॥ జి. ధాత్రి తెలిపారు. వివిధ ఎక్స్‌రేలు, ఎం.ఆర్.ఐ., సి.టి. స్కాన్ మరియు ఫాథాలజీ రిపోర్టులను విశ్లేషించి కచ్చితమైన వైద్యాన్ని సూచించటంలో ఎ.ఐ. ఉపయోగపడుతుందని తెలిపారు. వ్యక్తి ఆరోగ్య పరీక్షలు, వ్యక్తిగత అలవాట్లను సేకరించి జన్యుపరంగా సంక్రమించే వ్యాధులను



గుర్తించవచ్చని కళాశాల వైస్‌చైర్మన్ కె. శ్రీచైతన్య అభిప్రాయపడ్డారు. ముఖ్య అతిధి డా॥ ప్రమోధపాత్రో మాట్లాడుతూ కొత్త ఔషధాల తయారీలలో గతంలో జరిగిన జాప్యాన్ని కృత్రిమ మేధ ద్వారా త్వరగా అభివృద్ధి చేసి వినియోగంలోకి తీసుకురాగలమని కోవిడ్ మహమ్మారిని ఉదహరిస్తూ తెలిపారు. రోబోటిక్ సర్జరీ ద్వారా రోగికి తక్కువ సమయంలో తక్కువ నష్టంతో త్వరగా కోలుకునే అవకాశాన్ని ఎ.ఐ. అందిస్తుందని తెలిపారు. కళాశాల ప్రిన్సిపల్ డా॥ జి. రాజ్‌కుమార్ ప్రసంగిస్తూ ఎ.ఐ. ప్రస్తుతం వ్యక్తి ధరించే వస్తువు రూపంలో మనిషిలో అంతర్భాగమైందని తెలిపారు. హార్ట్‌రేట్, రక్తపోటు, ఆక్సిజన్ లెవల్స్ వంటి నిరంతర డేటాను సేకరించి విశ్లేషించడంలో ఎ.ఐ. పాత్ర అద్భుతమని కొనియాడారు. ఈ కార్యక్రమంలో కళాశాల అకడమిక్ డైరెక్టర్స్ గుండాల ప్రవీణ్ కుమార్, గంధం శ్రీనివాసరావు, డా॥ ఎ.వి.వి. శివ ప్రసాద్, సి.యస్.ఈ. (ఎ.ఐ. అండ్ ఎమ్.ఎల్) విభాగపు అధిపతి డా॥ కె. స్ఫూర్తి, వర్క్‌షాప్ కోఆర్డినేటర్ ఎ. మల్లిఖార్జున్ తదితరులు పాల్గొన్నారు.

## తొర్లికొండ బిక్షం మరణం సిపిఎంకు తీరని లోటు

### నున్నా నాగేశ్వరరావు,బొంతు రాంబాబు

**టీ మీడియా ఫిబ్రవరి 26 కామేపల్లి :** సిపియం సినీయర్ నాయకులు తొర్లికొండ బిక్షం చిత్రపటానికి సిపిఎం జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు బొంతు రాంబాబు పూలమాలలు వేసి నివాళులర్పించారు అనంతరం జరిగిన సంస్మరణ సభ పింజరమడు గ్రామంలో కిన్నెర రామచంద్ర అధ్యక్షతన జరిగిన ఈ సభలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బొంతు రాంబాబు మాట్లాడుతూ భిక్షం మరణం సిపిఎం పార్టీకే కాదు గ్రామానికి కూడా లోటు అని ఆయన బతికిఉన్నంతకాలం ఎర్ర జెండా బిడ్డగా జీవించిన భిక్షం ఆదర్శ నాయకుడు అన్నారు. పాలకవర్గం అనుసరిస్తున్న విధానాలు మూలం గా ప్రజలు సమస్యలు పరిష్కారం కావడం లేదు అని అన్నారు సంక్షోభం లో ఉన్న రైతులకు అమెరికా, భారత్ ట్రేడ్ డీల్ మరణశాసనం అవుతుంది అని అన్నారు. ప్రకృతి నుండి ప్రజలు ఉచితం గా పొందే గాలి, నీరు వ్యాపార వస్తువులుగా పెట్టుబడిదారులు మార్పు చేసి లక్షల కోట్ల రూపాయలు దోపిడీ చేస్తున్నారు అని , దోపిడీ అణిచివేత లకు వ్యతిరేకంగా భిక్షం జీవిత కాలం పోరాటం చేశారు అని అన్నారు.ఈ సందర్భంగా సిపిఎం సీనియర్ నాయకులు వింజం నాగభూషణం మాట్లాడుతూ మాట్లాడుతూ బిక్షం 50 సంవత్సరాల కాలం నాటి నుండి అనేక పోరాట ఉద్యమాలలో పాల్గొని గ్రామాల్లో కూలిరెట్ల సమస్యలపై రైతాంగ సమస్యలపై అందర్నీ కలిపి ఉద్యమాలు నిర్వహించే దాంట్లో కీలక పాత్ర పోషించాలని వారు అన్నారు ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మేరుగు సత్యనారాయణ మండల కార్యదర్శి అంబటి శ్రీనివాస్ రెడ్డి జిల్లా కమిటీ సభ్యులు దుగ్గి కృష్ణ కొండబోయిన నాగేశ్వరావు సింగరేణి మండల కార్యదర్శి కె నరేందర్ బాదావత్ శ్రీను ఆడప్ప ఉపేందర్ రాంబాబు సతీష్ గ్రామ పెద్దలు సైదులు పెంజరమడుగు సిపిఎం శాఖ సభ్యులు వార్డు మెంబర్లు పాల్గొన్నారు.

## కాళేశ్వరం కమిషన్ల కోసమే నిర్మాణం

అవినీతిపై కీలక వ్యాఖ్యలు చేశారు.ప్రపంచంలోనే ఎనిమిదో అద్భుతంగా చెప్పుకున్న కాళేశ్వరం ప్రాజెక్టు కేవలం కమిషన్ల కోసమే కట్టారని పొంగులేటి ఆరోపించారు. “38 వేల కోట్లతో పూర్తి కావాల్సిన తుమ్మిడిహెట్టి ప్రాజెక్టును పక్కనపెట్టి, తమ రాచరికాన్ని చాటుకోవడం కోసం లక్షల కోట్లతో కాళేశ్వరం నిర్మించారు. తీరా చూస్తే ఎన్నికల ముందు ఆ ప్రాజెక్టు పేకమేడలా కూలిపోయింది” అని ఎద్దేవా చేశారు. గత నాలుగేళ్లలో 162 టీఎంసీల నీటిని లిఫ్ట్ చేస్తే, అందులో 50 టీఎంసీలు తిరిగి సముద్రం పాలయ్యాయని ఆయన గణాంకాలతో వివరించారు.కాళేశ్వరం అవినీతిపై సీబీఐ విచారణ కోరినప్పటికీ, బీఆర్ఎస్ , బీజేపీల మధ్య ఉన్న అంతర్గత ‘ఫెవికల్’ బంధం వల్లే విచారణ ముందుకు సాగడం లేదని మంత్రి ఆరోపించారు. కేంద్ర సంస్థల నివేదికల ఆధారంగానే తాము జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్‌ను ఏర్పాటు చేశామని, కానీ దీనిపై అసెంబ్లీలో చర్చ జరిగే సమయంలో ప్రతిపక్ష సభ్యులు పారిపోయారని దుయ్యబట్టారు.“సభలో చర్చకు రమ్మంటే కుంటిసాకులు చెప్పే బావబావమరుదులు (కేసీఆర్, కేటీఆర్, హరీష్ రావులను ఉద్దేశించి), బయట మాత్రం అచ్చోసిన ఆంబోతుల్లా రంకెలు వేస్తున్నారు” అని పొంగులేటి ఘాటుగా విమర్శించారు. నిత్యం పెయిడ్ ఆర్టిస్టులతో సోషల్ మీడియాలో విషం చిమ్ముతూ, శవాల మీద చిల్లర ఏరుకునే రకంగా ప్రతిపక్షం వ్యవహరిస్తోందని మండిపడ్డారు. ప్రజలు వీరి నిజస్వరూపాన్ని చూశారు కాబట్టే అన్ని ఎన్నికల్లో ఓడగొట్టారని గుర్తు చేశారు.తెలంగాణ ప్రయోజనాల విషయంలో కాంగ్రెస్ ప్రభుత్వం రాజీ పడదని మంత్రి స్పష్టం చేశారు. కృష్ణా పరివాహక ప్రాంత నీటిని నల్గొండ, ఖమ్మం, మహబూబ్ నగర్ వాసులకు అందించడమే తమ లక్ష్యమని పేర్కొన్నారు. గత ప్రభుత్వ స్వార్థ నిర్ణయాల వల్ల రాష్ట్రం 15 ఏళ్లు వెనక్కి పోయిందని, రేవంత్ రెడ్డి నాయకత్వంలో రాష్ట్రాన్ని మరో 15 ఏళ్లు ముందుకు తీసుకెళ్తామని ధీమా వ్యక్తం చేశారు. ప్రాజెక్టుల పనులపై చర్చకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని, ప్రతిపక్షం దమ్ముంటే అసెంబ్లీకి రావాలని ఆయన సవాల్ విసిరారు.